




TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 69 | శనివారం 27. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## తులం బంగారం కాదు.. తులం ఇనుము కూడా ఇవ్వరు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని అధికారంలోకి
- వికారాబాద్ జిల్లా పరిగిలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో సమావేశం
- రూ.12వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన రేవంత్.
- కనీసం లక్షాధికారులను చేయాలన్నారు.



## డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన
- 'తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి
- సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు
- తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ మూఠాలను పట్టుకుంటున్నారు





## డ్రగ్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

- తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాము కావాలి
- డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలి
- సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)

సమాజాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయి. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాద క ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## వెనెజువెలా కోసం భారత్.. 'ఆపరేషన్ అమిస్టాడ్'

హైదరాబాద్ తెలంగాణ వాణి)

భూకంపంతో అతలాకుతలమైన వెనెజువెలాకు ఆయా దేశాలు సాయం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా లాటిన్ అమెరికా దేశానికి ఆపన్న హస్తం అందించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం 'ఆపరేషన్ అమిస్టాడ్' కొనసాగుతోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకం వెల్లడించారు. ఇందులో భాగంగా సహాయక చర్యలకు అవసరమైన సామగ్రితో భారత సైన్యానికి చెందిన రెండు సీ17 విమానాలు బయలుదేరినట్లు చెప్పారు.

భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు అవసరమైన ప్రాథమిక చికిత్స అందించే సామర్థ్యమున్న రెండు మొబైల్ ఆసుపత్రి టెంట్లు సహా 35 టన్నులకు పైగా సహాయక సామగ్రి, ఔషధాలు, వైద్య పరికరాలు పంపించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. క్లిష్ట సమయంలో వెనెజువెలా ప్రభుత్వానికి, అక్కడి పౌరులకు అవసరమైన సాయం చేసేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అమిస్టాడ్ అంటే స్పానిష్ భాషలో స్నేహం అని అర్థం.

## ఈ వారంలోనే కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ..

- రాష్ట్రపతిని కలిసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- కేంద్రం మంత్రివర్గంతోపాటు బీజేపీ కేంద్ర పదవుల్లోనూ మార్పులు
- బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు, సంప్రదింపులు



## తెలంగాణ నూతన సీఎస్‌గా సంజయ్ జాజు..

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ
- ఆయన స్థానంలో సంజయ్ జాజు నియామకం
- కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్న సంజయ్ జాజు
- తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం



## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్ తెలంగాణ వాణి)

తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. చేనేత హస్తకళల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు బాధ్యతలు అప్పగించింది. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించిన ప్రభుత్వం.. దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శిగా ఆమెకు అదనపు బాధ్యతలు ఇచ్చింది.జీఏడీ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్‌ను నియమించింది. మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించంది. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ నియమితులయ్యారు. రాష్ట్ర అటవీ ప్రధాన సంరక్షణ అధికారిగా వినయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది.




## మళ్లీ చర్లపల్లి జైలుకు బండి భగీరథ్

- పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్
- పోలీసులు మళ్లీ చర్లపల్లి జైలుకు తరలింపు
- కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్ గడువు ముగింపు
- గురువారం అర్ధరాత్రి అతడిని తిరిగి కేంద్ర కారాగారానికి తరలింపు

## సీఆర్ పాటిల్ ఏ ప్రాజెక్టుల గురించి మాట్లాడారో సీఎం స్పష్టత ఇవ్వాలి

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- తుంగభద్ర గేట్ల వరకు మేము స్వాగతిస్తున్నాం
- తెలంగాణకు ఆ రెండు ప్రాజెక్టుల నుంచి 15.9 టీఎంసీలు రావాల్సిఉండగా, కేవలం 5 టీఎంసీలే చూపిస్తున్నారు.
- భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయి.
- మనకు రావాల్సిన వాటా కంటే తక్కువకి కేసీఆర్ సంతకం పెట్టారు.



## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మారథాన్.. 6 కి.మీ పరుగెత్తిన సీఎం విజయ్

- అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- ఈ కార్యక్రమంలో మంత్రులు, వాలంటీర్లు సహా వేలాదిమంది ఔత్సాహికులు
- మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై కుటుంబసభ్యులకు, స్నేహితులకు తెలియజేయాలని కోరారు



## బైకు అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

**మహదేవపూర్ జూన్ 26 తెలంగాణ వాణి**

జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పలువురుకు గాయాలైన ఘటన కాలేశ్వరం లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన విష్ణు తన ద్విచక్ర వాహనం పై మహాదేవపూర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.. ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న రామిళ్ళ వినయ్ కి తలకు తీవ్ర గాయం కాగా రక్తస్రావం కావడంతో అటువైపుగా వెళ్తున్న స్థానికులు గమనించి వెంటనే 108 సమాచారం అందించగా హుటాహుటిన మహాదేవపూర్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద కార్యక్రమం



**హుజూర్ నగర్ జూన్ 26 తెలంగాణ వాణి**

వర్షాకాలం వేసవికాలం శీతాకాలం ఏ కాలంలో అయినా అక్కడ అందాలను ఆస్వాదించాలని .భక్తులు తరలి వస్తున్నారు అదే. అదే మన పడగ రాయి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధి ఆ స్వామివారి సన్నిధిలో ప్రతి శుక్రవారం .దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు అన్నదానం దాత. గుర్రం పెద్ద వెంకటరెడ్డి సుజాత దంపతులు గోవిందాపురం వాస్తవ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "అన్నం పరబ్రహ్మస్వరూపం . అన్నదానం. సర్వదానాల్లో గొప్పది"అనే సనాతన సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆలయానికి వచ్చిన వందలాది .భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు స్వామి వారి కృపతో మా కుటుంబ సుఖ సంతోషాలతో ఉంది అని స్వామివారికి కృతజ్ఞతగా అన్నదానాన్ని నిర్వహించామని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా అరెస్టు చేసిన ఆజంజాహి మిల్లు కార్మికులను వెంటనే విడుదల చేయాలి.

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు రమేష్ చందర్.



**హనుమకొండ జూన్ 26 (తెలంగాణ వాణి టౌన్)**

దశాబ్దాల తరబడి ఆజాం జాహి మిల్లు కార్మికులు వాళ్ళ హక్కుల కోసం వాళ్ళకు చెందినటువంటి భూమి కోసం న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు ఈ దేశంకే అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు దృష్టికి కూడా తీసుకెళ్లారు కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ళ బాధ్యతను మరిచి కార్మికులను గత ప్రభుత్వాలు మభ్య పెడుతూ వచ్చాయి. ఇప్పుడున్న ప్రభుత్వం కార్మికులు ఎక్కడ కోరుకుంటే అక్కడే ఇస్తామని హామీ ఇచ్చినట్టే ఇచ్చి ఇప్పుడు ఆ భూములను గంపగుత్తగా కాకతీయ అర్బన్ డెవలపమ్మెంట్ అథారిటీ వాళ్లతోనే వేలం పాటకు వేయడానికి పూనుకున్నది దీనిని నిరసిస్తూ దశాబ్దాల మా పోరాటం మా జీవన భ్రూతి మా బతుకు దెరువును అడియాశలయ్యాయని ఈ పోరాటం చేస్తే అక్రమంగా అరెస్టులుచేశారు దీంతో కార్మికులు మానసిక సంఘర్షణ గురై ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ కార్మికులు ఆత్మహత్య చేసుకునేందుకు పూనుకున్నారు నిజానికి ఈ దేశంలో ఏ వ్యక్తి ముఖ్యంగా కార్మికులు అనేవారు ఆత్మహత్య చేసుకోకూడదు అనేది మేం బలంగా కోరుతున్నాం. అయితే అటువైపుగా పురిగొల్పింది ఈ ప్రభుత్వాలే. ప్రభుత్వాలే నిర్లక్ష్యం చేసి వారికి ఏ దిక్కు లేకుండా చేసి ఈరోజు వాళ్ళని ఆత్మహత్య చేసుకునేలాగా పురుగొలిపి తిరిగి వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్తిగా వ్యతి రేకిస్తుంది తక్షణమే వారిని విడుదల చేసి ప్రభుత్వాలు చొరవ తీసుకొని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతా ఉన్నాం. అలాగే కార్మికులకు జరగరానిది ఏదైనా జరుగుతే దానికి పూర్తి బాధ్యత ఈ ప్రభుత్వాలే వహించాల్సి ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి పాణి, జయంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వర్షం వస్తే.. నిద్ర ఉండదు

### బాలానగర్ ఎస్సీ బాలుర హాస్టల్ ను డిప్యూటీ డైరెక్టర్ సునీత పరిశీలించినరు

**బాలానగర్ జూన్ 26(తెలంగాణ వాణి ప్రతినిది )**



బాలానగర్ మండల్‌లోని గత వారం రోజులుగా కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్సీ బాలుర హాస్టల్‌లోని గదుల్లోకి వర్షపు నీరు చేరుతోంది. దింతో విద్యార్థులు ఉదయం స్కూల్ కి వెళ్ళంటి చాలా ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ కి వెళ్లి నిద్ర పోవాల్సిందే. దీంతో విద్యార్థులు రాత్రివేళలు నిద్రపోవడానికి కూడా ఇబ్బందులు పడుతూ తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను బాలానగర్ సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్, మహబూబ్‌నగర్ డిప్యూటీ డైరెక్టర్ సునీతను హాస్టల్ పరిశీలనకు శుక్రవారం పంపించారు. హాస్టల్‌ను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ సునీత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు. పరిశీలన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందమూని దత్తాత్రేయ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

**వైరా: జూన్ 26 ( తెలంగాణ వాణి ):**

ఈరోజు గాంధీభవన్లో ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డు నైట్ ట్రిబ్ గా ఉన్న బంజారా జాతిని చదువుకు అభివృద్ధికి పదమదూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో దుర్భర జీవితం చూసి, చలించి ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగ ఫలాలను అభివృద్ధికి దూరంగా అటవీ ప్రాంతంలో నివసిస్తున్న బంజారా జాతిని ఎస్టీ రిజర్వేషన్ జాబితాలో చేర్పించడానికి ప్రత్యేక కమిషన్ను నియమించి ఆ కమిషన్ దేశమంతట రెండు సంవత్సరాలు పర్యటించి అన్ని రాష్ట్రాలలో నుంచి ఎస్టీ జాబితాలను చేర్పించవలసిందిగా గిరిజన తెగల వెనతులు వివరాలు సేకరించడం భాగంగా కొండ ప్రాంతాలు అడవి ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా నివసిస్తున్న వాళ్లను ప్రత్యేక భాష కలిగి ఉండి ప్రత్యేక వేషధారణ కలిగి ఉండి ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ప్రత్యేక ఆహారపు అలవాట్లు కలిగి ఉండే అదే ప్రాంతంలో అభివృద్ధికి దూరంగా ఖండాలు చూడాలను ఎస్టీ రిజర్వేషన్ జాబితాలో చేర్పించడం కోసం కమిషన్ సేకరించిన గిరిజన తెగల జాబితాలో లంబాడీలు



బంజారాలను ఎరుకుల యానాది కులాలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి 1976 సంవత్సరంలో ఆనాటి ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ రాజ్యాంగబద్ధంగా ఎస్టీ రిజర్వేషన్ జాబితాలో చేర్పించి రిజర్వేషన్లను ఎస్టి గా కల్పించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీ కుటుంబం సోనియా గాంధీ రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. కులాలు ,మతాలు ఏది చూడకుండా పనిచేసినట్టు తెలిపారు. 1976 రిజర్వేషన్ ఫలాలు ఎస్టీ వాళ్లకు అందించిన తర్వాత అనేక బంజారా ఎరుకుల యానాది కులాల నాయకులు ఎంపీలుగా



,ఎమ్మెల్యేలుగా ,మంత్రులుగా, రిజర్వేషన్ ఫలాలు పొందారు అని తెలిపారు. ఎస్టీ జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నచ స్థాయిలో చేరారని ఈ అవకాశం కల్పించిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీకి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ బస్సు యాత్రకు సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నట్టు అలాగే ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర 25 జూన్ నుంచి ప్రారంభమై 18 సెప్టెంబర్ వరకు ఎల్బీ స్టేడియం హైదరాబాదు నందు లక్షల మంది లంబాడి ఎరుకుల యానాది కులాల భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు అలాగే కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.

## భువనగిరిలో జరిపే సభకు ప్రత్యేక ఆహ్వానం

**వనపర్తి : జూన్ 26, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**

వచ్చేనెల 5వ తారీఖు భువనగిరిలో జరిగే సభకు వనపర్తి జిల్లా నుండి ఐక్యవేదిక నాయకులకు ఆహ్వానం పలుకుతూ ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. అలాగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ వారి కమిటీ ద్వారా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలు పెట్టిన ఏ సభకు అయినా అఖిలపక్ష ఐక్య వేదిక సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ప్రజా సమస్యలపై మాట్లాడే ప్రతి ఒక్కరికి ఐక్యవేదిక మద్దతు ఉంటుందని. భువనగిరిలో జరిగే సభకు తప్పకుండా మేము హాజరవుతామని, అలాగే వివిధ ప్రజా సంఘాలు కూడా హాజరుకావాలని మేము కోరుతున్నాము. భవిష్యత్తులో



ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా కాకుండా అందరూ కలిసికట్టుగా పని చేయాలని అభ్యర్థిస్తున్నామని డా" సతీష్ యాదవ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో టీఆర్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, కోటేశ్వర్, మహేందర్, భీమన్న, బాల దాసు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**జూలూరుపాడు: జూన్ 26 ( తెలంగాణ వాణి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు జన్మదిన సందర్భంగా వాళ్ళ స్వగృహం అయిన పాపకొల్లు గ్రామానికి వెళ్లిన వైరా లైన్స్ క్లబ్ మరియు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత,గుప్తా టీం సభ్యులు కేక్ కట్ చేయించి ,శాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం జూలూరుపాడు మండల కేంద్రంలో వీధి వెంట నిరాశ్రయుడుగా చెప్పులు కుట్టుకుని జీవించే వ్యక్తి జయరాజుకు పుట్టినరోజు సందర్భంగా లైన్స్ క్లబ్ వారి సౌజన్యంతో గొడుగును అందజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ,కల్వ సుజాత టీం సభ్యులు పెనుగొండ ఉపేందర్ రావు,తాడికొండ రాము, బండారు కృష్ణారావు ,మైలవరపు శ్రీనివాసరావు ,చలపతి స్టూడియో చలపతి మరియు జూలూరుపాడు మండల ఆర్యవైశ్య సభ్యులు మహంకాళి కృష్ణ ,తొండెపు సుబ్బారావు ,ఉడతా గోపాలరావు ,ఉడత పూర్ణచంద్రరావు ,కొదుమూరి భాను ప్రకాష్ పాల్గొన్నారు

## దుద్దిల్ల శ్రీనుబాబును కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకుడు ఆలకుంట రాజేశం



**పెద్దపల్లి :జూన్ 27(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ (ప్రధాన కార్యదర్శి) దుద్దిల్ల శ్రీనుబాబు ని అంతర్గాశీ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట రాజేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీనుబాబు యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలకుంట రాజేశంను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,యువత కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిదని, ప్రజా క్షేత్రంలో మరింత చురుగ్గా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ?ఈ మర్యాదపూర్వక సమావేశంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో దొబ్బల తరుణ్, పాలగుర్తి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దండుగల శ్రీకాంత్, రఘు, కార్తీక్, శ్రీను, రాకేష్ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మా హర్షణీయం

### జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ సాగర్

**వనపర్తి , జూన్ 26, (తెలంగాణ వాణి ప్రతినిధి):**





తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బీమా పథకాన్ని రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప జేయడంపై వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భరత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలో కార్పొరేషన్లు సొసైటీలు స్థానిక సంస్థలలో వేలాదిమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని. వారికి కూడా రూ.60 లక్షల వరకు బీమా రక్షణ కల్పించడం ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప భరోసా కలిగిస్తుందని అధ్యక్ష కార్యదర్శి పేర్కొన్నారు. గతంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషించినప్పటికీ అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరంగా ఉండే పరిస్థితి నెలకొనేదినీ. ప్రస్తుతం ప్రభుత్వం వారికి కూడా ఈ బీమా పథకం పరిధిలోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. అలాగే ఏజెన్సీ వ్యవస్థను తీసివేసి కార్పొరేషన్ లేదా ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని జేఏసీ నాయకులు తెలియజేశారు.

## పచ్చని భవిష్యత్తు కోసం చిన్నారి అడుగులు....

### తండ్రి బాటలో పర్యావరణ పరిరక్షణ

**రాజన్న సిరిసిల్ల,జూన్ 26 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

వయసు చిన్నదైనా ప్రకృతిపై ప్రేమ మాత్రం ఎంతో గొప్పది. అడవుల సంరక్షణ కోసం చిన్ననాటి నుంచే తన వంతు కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చిన్నారి ప్రకృతి బ్లెస్సి.సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు ప్రకృతి బ్లెస్సి (12) ప్రస్తుతం బద్దెనపల్లి గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. మూడేళ్ల వయసు నుంచే విత్తనాలను సేకరించి విత్తన బంతులు తయారు చేసి అడవుల్లో వెదజల్లుతోంది.గంభీరావుపేట మండలంలోని పెద్దమ్మ అడవుల్లో అల్లనేరేడు, సీతాఫలం, చింత, పులిచింత, నేరేడు తదితర విత్తనాలను, విత్తన బంతులను చిన్నారి బ్లెస్సి వెదజల్లింది. ఈ ఏడాది దాదాపు పదివేల విత్తనాలను అడవుల్లో చల్లినట్లు తెలిపింది.గతంలో





రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మానాల,శివంగళపల్లి,లింగంపేట, రుద్రంగి, జగిత్యాల జిల్లా కొండగట్టు అడవుల్లో కూడా విత్తనాలను నాటే కార్యక్రమం చేపట్టింది.తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ స్ఫూర్తితో అడవుల పరిరక్షణకు బ్లెస్సి కృషి చేస్తోంది. సీడ్ బాల్స్‌ను డ్రోన్‌ల సహాయంతో తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అడవుల్లోనూ చల్లించినట్లు తెలిపారు."చెట్లు లేకపోతే మనిషి జీవించలేడు.. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని చిన్నారి బ్లెస్సి సందేశం ఇచ్చింది.పర్యావరణ పరిరక్షణలో చేస్తున్న కృషికి బ్లెస్సి పలు అవార్డులు కూడా అందుకుంది. వనజీవి రామయ్య, తన తండ్రి ప్రకృతి ప్రకాష్‌ను ఆదర్శంగా తీసుకుని పచ్చదనం కోసం ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో బ్లెస్సితో పాటు ప్రకృతి ప్రకాష్,ఆవునూరు హరిణి, సుజాత, అనసూయ, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి -డా" సుస్మిత

**ధర్మారం: జూన్ 26 (తెలంగాణ వాణి )**

జాతీయ పల్స్ పోలియోను విజయవంతం చేయాలని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈనెల 28 ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు 5 సం"ల పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ధర్మారం మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నంది మేడారం ద్వారా డోర్ టు డోర్ సర్వే చేయించి 5 సంవత్సరాల పిల్లల వివరాలు సేకరించడం జరిగిందన్నారు. మొత్తం 2815 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించామన్నారు. 24 పల్స్ పోలియో బూతులు, 17 పల్స్ పోలియో సబ్ బూతులు 2 ట్రాన్సిట్ పాయింట్లు, ఒక మొబైల్ టీం ఏర్పాట్లు చేసామన్నారు. ఈనెల 27 శనివారం సాయంత్రం ప్రతి గ్రామంలో డప్పు చాటింపు వేసి ప్రజలకు సమాచారం ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలో వేసుకున్న వ్యాక్సిన్ డోసులకు దీనికి సంబంధం లేదని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పకుండా ఈనెల 28 వారి తల్లిదండ్రులు పల్స్ పోలియోలో 2 చుక్కలు వేయించాలని కోరారు. ఏ ఒక్క పిల్లవాడు మిస్ అవ్వడానికి



అవకాశం ఇవ్వకూడదని ఈనెల 29-30 రెండు రోజులలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వాలంటరీ వర్కర్లు, ఎవరైతే ఈ కార్యక్రమంలో డ్యూటీలు నిర్వహిస్తున్నారో వారు ఇంటింటి సర్వే చేస్తూ తప్పిపోయిన పిల్లలకి పోలియో చుక్కలు వేస్తారన్నారు. ధర్మారం బస్టాండ్ లో ఒక ట్రాన్సిట్ పాయింట్, బొమ్మ రెడ్డి పల్లి, పత్తిపాక, కటికలపల్లి గ్రామాల్లోని ఇటుక బట్టీలను హైరిస్ ప్రాంతాలుగా గుర్తించి సర్వే చేయడం జరిగిందని ఇందులో ప్రస్తుతం బొమ్మ రెడ్డిపల్లి లోని ఇటుక బట్టీలలో మాత్రమే ఇద్దరు5 సంవత్సరాల పిల్లలు ఉన్నారని వారికి కూడా మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని డాక్టర్ సుస్మిత తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**జూలూరుపాడు: జూన్ 26 ( తెలంగాణ వాణి ):**

మండల పరిధిలోని గురువాగు తండా గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ భూక్య లక్ష్మి, కృష్ణ దంపతుల కుమారుడు భూక్యా రవీందర్, సౌజన్య ల రిసెప్షన్ లో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపల మడుగు రామ్మూర్తి, తాళ్లూరి రామారావు, బోడ భోజ్యా , వెంకన్న, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు నరేష్, భీమారావు, నవీన్, మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేగం పుంజుకున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

- ఎస్ ఐ ఆర్ సర్వేకు సహకరించండి
- వచ్చే నెల 24 వరకు ఎస్ఐఆర్ సర్వే
- తాసిల్దార్ వెంకటేష్



**పటాన్ చెరు, జూన్ 26, (తెలంగాణ వాణి రిపోర్టర్);**
అమీన్పూర్ మండల పరిధిలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించినట్లు తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ప్రక్రియ సుదీర్ఘంగా, సాధన ఉందని వచ్చే నెల 24 వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సర్వే కొనసాగుతుందని, ఆయన స్పష్టం చేశారు. సహకారం తప్పనిసరి సర్వే కోసం వచ్చిన రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులకు, సిబ్బందికి, ప్రజలు యాజమానులు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఆందోళన వద్దు సర్వే నిర్వాహనపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని పారదర్శకంగా గడువు లోపల పక్రీయను పూర్తి చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు తమ పరిధి లోని ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ఓటర్ నమోదు సవరణలకు సంబంధించిన పారాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఐలాపూర్ తండా, జయలక్ష్మి కాలనీ సాయి కాలనీ పరిధిలో ఓటర్ సవరణ కార్యక్రమం కొనసాగిందని తెలిపారు.

## మహిళా హత్య కేసు నిందితునికి రిమాండ్‌కు తరలింపు



**రాయికోడ్ :జూన్ 26(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం గ్రామానికి చెందిన ఉప్పరి లలిత వయస్సు 53 సంవత్సరాలు ఈ నెల 17వ తేదీనా తప్పిపోయి 20వ తేదీన గ్రామ శివారులోని శశికాంత్ పాటిల్ వ్యవసాయ బావిలో శవమై తెలింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు శవాన్ని బయటికి తీయడంతో మహిళా మేడలోని బంగారు గుండ్లు కనిపించలేవు. దీంతో బంగారం కోసమే ఆమెను హత్య చేసి ఉంటారనే కోణంలో కేసు దర్యాప్తు చేయగా అదే గ్రామానికి చెందిన ముక్కాని భాస్కర్ తండ్రి రాములు అనే వ్యక్తి అదే రోజు నుండి గ్రామంలో కనిపించకపోవడంతో అతనిపై అనుమానంతో కేసు దర్యాప్తు చేయగా నిన్న అతన్ని అయన ఇంటి వద్ద పట్టుకొని విచారణ చేయడంతో నేరం చేసినట్లు అంగీకరించాడు. మృతురాలి నుండి దొంగిలించిన బంగారం, ఫోన్, మరియు టీవీఎస్ ఎక్స్ఎల్ ను స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగిందని హద్నూర్ వలయాదికారి జక్కుల హన్మంతు శుక్రవారం నాడు స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్, పోలీస్ ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నుండి యువత దూరంగా వుండాలి



**చిగురుమామిడి జూన్ 26 ( తెలంగాణ వాణి విలేఖరి )**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ ౘ బీసీ మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే సురేష్ అధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు , దేశ యువత మత్తు పదార్థాలు దూరం గా వుండాలి అని నవ సమాజ నిర్మాణం దేశ ప్రజల సామాజిక బాధ్యత అని తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గికురు రవీందర్ ,,మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్ ,జిల్లా సీనియర్ నాయకులు వంగర మల్లేశం, సర్పంచ్లు కాటం సంపత్ రెడ్డి,అలువాల శంకర్, నావబుపేట ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అందే మేకల పర్శారములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు , షోషల్ మీడియా మండల అధ్యక్షులు జిల్లెల్ల రమేష్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్,గ్రామ అధ్యక్షులు, వంగ కనకయ్య, ఎలగందుల లక్ష్మన్,కనవేని శివ,తెలు వెంకన్న,నరాల రాజయ్య,వడియాల సుధాకర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు గోగురి మురహరి రెడ్డి,పుల లచ్చిరెడ్డి ,దోమ శ్రీనివాస్ రెడ్డి,భగవాన్ ప్రసాద్,కథా తిరుపతి, కవ్వంపెల్లి సంజీవ్, దోమ తిరుపతి రెడ్డి, పోలు శ్రీనివాస్ ,బొమ్మ గానీ వెంకటేశ్వర గౌడ్ , దొబ్బాల బాబు ,రాజేశ్వర రెడ్డి, గజ్జల రాములు, భాలా కృష్ణ చారి , యువజన నాయకులు బోయిని ప్రశాంత్ , రఘు బాబు, శివంజనెయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,మహిళలు, తదితరులు,పాల్గొన్నారు.

## నృత్యంలో ప్రథమ బహుమతి సాధించిన తన్వితకు ఘన సన్మానం

**హుజురాబాద్,జూన్ 26, ( తెలంగాణ వాణి ప్రతినిధి) :**
ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన కళా సమ్మేళనం-2026 నృత్య ప్రదర్శన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన వంగర గ్రామానికి చెందిన చిన్నారి బిల్లా తన్వితను హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని పద్మాలయ క్లాత్ షోరూంలో జరిగిన కార్యక్రమంలో బీసీ జేఏసీ గౌరవఅధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ పాల్గొని తన్వితను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాట్యాచార్యుడు వెంకటేశ్వర్లు శిక్షణలో ప్రతిభ కనబరిచి హుజురాబాద్‌కు గుర్తింపు తీసుకొచ్చిన తన్విత భవిష్యత్తులో జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు, సభ్యులు పాల్గొని తన్వితతో పాటు ఆమె తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.



# మహిళా సాధికారతే కాంగ్రెస్ లక్ష్యం

- పటాన్‌చెరులో కాట సుధా ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమావేశం
- మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి: మహిళా కాంగ్రెస్





**పటాన్ చెరు, జూన్ 26, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం గా మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని మహిళా కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మహిళా కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో పటాన్ చెరు నియోజకవర్గం లోని రామచంద్రాపురం బాలాజీ గార్డెన్స్‌లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కమలాక్షి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంజలి తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం, మహిళల భాగస్వామ్యాన్ని పార్టీ కార్యక్రమాల్లో పెంపొందించడం, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మహిళా కాంగ్రెస్‌ను మరింత పటిష్ఠం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును కేంద్ర ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. మహిళల రాజకీయ సాధికారతకు ఈ బిల్లు కీలకమని, ఇప్పటికే చట్టరూపం దాల్చిన ఈ బిల్లును ఆలస్యం చేయకుండా అమలు చేసి మహిళలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

## కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ

**జూన్ 28 చలో కొడంగల్‌ను విజయవంతం చేయండి: తెలంగాణ ఉద్యమకారుల పిలుపు**



**జమ్మికుంట, జూన్ 26, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా జూన్ 28న కొడంగల్‌లో నిర్వహించనున్న కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కడి సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నీల నాగరాజు మాట్లాడుతూ, చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కొడంగల్ వరకు చేపట్టనున్న కారు ర్యాలీలో ాష్ట్రంలోని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేకే కమిటీని ఏర్పాటు చేయడం ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కొడంగల్‌లో నిర్వహించే కృతజ్ఞత సభకు కరీంనగర్ జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు స్వచ్ఛందంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడేళ్ల కుమారస్వామి, కాన్స్టిట్యూయెన్సీ ఇన్‌చార్జి ఆరే రమేష్ రెడ్డి, రేణిగుంట్ల రజినీకుమార్, జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు మద్దూరి శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్ర భూమిరెడ్డి, జిల్లా కార్యదర్శి కనవేని సతీష్ కుమార్, రచ్చ గణేష్, అక్కనపెల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లిలో ఓటరు నమోదు మహాయజ్ఞం

- ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఇంటింటికి ఓటరు నమోదు ఫారాల పంపిణీ
- 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు ఓటరుగా నమోదు కావాలి
- బీఎల్ఓ కలాలి స్వప్న



**ఇల్లంతకుంట, జూన్ 26,( తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటుఅ హక్కే మూలస్తంభమని, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలోని 214వ బూత్ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పొందారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలు చేపడుతున్నట్లు నిర్వాహకులు వివరించారు. గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన ఆయుధమని, గ్రామంలో ఒక్క అర్హుడైనా ఓటరు జాబితాకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) కలాలి స్వప్న మాట్లాడుతూ, ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-8 ద్వారా సవరణలు, ఇతర అవసరమైన మార్పులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు సరైన ఆధార పత్రాలతో ముందుకు వచ్చి నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేశారు. గ్రామంలో ఎన్నికల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంధం రవీందర్, తోటరాజు, వేముల ప్రవీణ్ రెడ్డి, పంతాటి శంకర్, వేముల హనుమయ్య, ఎడ్ల తిరుపతి, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా స్పందిస్తూ ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.

## సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం'
  'సందర్భంగా యాంటీ డ్రగ్స్ 3కె రన్ నిర్వహణ
- 3 కె రన్‌కు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్




**జగిత్యాల: జూన్ 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ 3 కె రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా 6ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. ఎం. సంజయ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివేకానంద స్టేడియం ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి ప్రారంభమైన 3కె రన్‌ను జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు కొనసాగిన ఈ రన్‌లో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై తమ వంతుపాత్ర నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్‌కు నో చెప్పుదాం -- ఆరోగ్యవంతమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రన్‌లో విజేతలుగా నిలిచిన యువతకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామిండ్ల వాణి శ్రీనివాస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గుడూరి హేమంత్, కార్యదర్శి డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగకూడదు

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**మెదక్ జిల్లా 26 జూన్: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మెదక్ రైతులకు అవసరమైన యూరియా ఎరువును ఎలాంటి అవకతవకలు లేకుండా, ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలని మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ రావు జిల్లా మరియు మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, ప్రతి రైతుకూ సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మీరు చెప్పిన విధంగానే ప్రస్తుతం యూరియా నిల్వలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకుని ఎరువులు తెచ్చుకుంటున్నామని, దీంతో బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట పడిందని రైతులు తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, అన్నదాతలకు అన్ని విధాలా అండగా ఉంటామని మీరు డా. రోహిత్ రావు తెలిపారు.

## జగిత్యాలలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు స్థల పరిశీలన



**జగిత్యాల: జూన్ 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలో నాలుగు క్రికెట్ అకాడమీల ఏర్పాటులో భాగంగా జగిత్యాల జిల్లాకు క్రికెట్ అకాడమీ మంజూరు కావడంతో అకాడమీ ఏర్పాటుకు అవసరమైన స్థలాల పరిశీలన కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో ఇంతియాజ్ ఖాన్ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు అనువైన స్థలాల ఎంపిక, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, క్రీడాకారులకు అన్ని విధాలుగా అనుకూలమైన స్థలాలను పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లగా, అకాడమీ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, ఎమ్మార్వో హకీమ్, కౌన్సిలర్ చాంద్ పాషా, కుసరి అనిల్, శ్రీరామ్ భిక్షపతి, జగిత్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జలపతి, కోశాధికారి రౌతు గంగాధర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి ఇంట్లో చోరీ..

, చిట్యాల : కూతురు పెళ్లి కని కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళం వేసి ఫంక్షన్ హాల్ కు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న ఐదు లక్షలు నగదు, రెండు తులాల బంగారం చోరీకి పాల్పడిన సంఘటన శుక్రవారం నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. పెద్దకాపర్తి గ్రామానికి చెందిన శిరస్సు ముత్యాలు తన కూతురు వివాహం రామన్నపేటలోని ఒక ఫంక్షన్ హాల్లో ఈ నెల 25న జరిగింది. ఈ పెళ్లికి కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళాలు వేసి గురువారం ఉదయమే ఫంక్షన్ హాల్ కు వెళ్ళిపోయారు. వివాహం జరిగిన అనంతరం సాయంత్రం సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. దీంతో కంగారుపడిన ఇంటి యజమాని లోనికి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి అందులోని నగదు 5 లక్షలు, 2తులాలు బంగారం కనిపించకపోవడంతో లబోదిబోమని గుండెలు భాదుకున్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సిసి కెమెరాలు పరిశీలించగా అందులో ఒక వ్యక్తి ఇంటి పరిసర ప్రాంతాల్లో అనుమానంగా తచ్చాడుతూ కనిపించడంతో అతనిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య భీమాకు సంబంధించి విధి విధానాలను వెంటనే ప్రకటించాలి

---- తపస్ జిల్లా అధ్యక్షుడు భునేకర్ సంతోష్




**ఎల్లారెడ్డి జూన్ 26 తెలంగాణ వాణి ప్రతినిధి**

ఉద్యోగుల ఆరోగ్య భీమాకు సంబంధించి విధి విధానాలను వెంటనే ప్రకటించాలనీ తపస్ జిల్లా అధ్యక్షుడు భునేకర్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో శు క్రవారం జరిగిన అభ్యాస వర్గాల్లో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు భునేకర్ సంతోష్ మాట్లాడుతూ ఆరోగ్య కార్డు కు సంబంధించి విధివిధానాలు ప్రకటించకుండానే ఆరోగ్య బీమా పేరిట ఉద్యోగులకు సమాచారం ఇవ్వకుండా వారి వేతనాల నుండి 1.5 శాతం తీసుకోవడం సరికాదని తపస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భునేకర్ సంతోష్ అన్నారు. ఆరోగ్య భీమాకు సంబంధించి విధి విధానాలను వెంటనే ప్రకటించాలి అని డిమాండ్ చేశారు అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న డీఏలు, పిఆర్సిని ప్రకటించాలి, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలి మరియు గురుకుల, కేజీబీవీ ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి రాఘవ రెడ్డి, రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి లక్ష్మీపతి, రాజశేఖర్, శశిధర్, సంతోష్, పవన్ కుమార్, శ్యామ్, దత్తాచారి, స్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఎంపీ రవిచంద్ర చొరవతో రూ. 7 కోట్లతో ఇనుగుర్తి పాఠశాల అభివృద్ధి

భూమి పూజతో పనులకు శ్రీకారం



**ఇనుగుర్తి/మహ-బాద్, జూన్, 26 (తెలంగాణ వాణి)**

రాజ్యసభ ఎంపీ, ఇనుగుర్తి గ్రామ ముద్దుబిడ్డ వద్దిరాజు రవిచంద్ర చొరవతో రూ.7 కోట్లతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పనులకు అంకురార్పణ జరిగింది.శుక్రవారం పాఠశాల ఆవరణలో మండల ప్రము ఖుడు,ఎంపీ రవిచంద్ర సోదరుడు వద్దిరాజు కిషన్ నేతృత్వంలో గ్రామ సర్పంచ్, మాజీ ప్రజా ప్రతినిధులు, అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో భూమి పూజ నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం కంపెనీలైన బీపీసీఎల్,హెచ్ పీసీఎల్,ఐఓసీఎల్,ఓఎన్జీసీ లను ఒప్పించి వాటి సీఎ స్సార్ నిధుల నుంచి రూ.6 కోట్లు,తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.1 కోటి వెరసి మొత్తం రూ.7 కోట్లతో పాఠశాలను అభివృద్ధి చేయనున్నారు.వీటితో నూతన తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు, పాఠశాల ప్రహరీ గోడ మెరుగు పడతాయి. భూమి పూజ నిర్వహించిన అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంపీ రవిచంద్ర కృషి కి మెచ్చి, కృతజ్ఞతలు తెలిపారు. సొంత ఊరు, చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు ఆయన చూపిన చొరవ ను అభినందించారు. భూమిపూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార స్వామి,ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి,మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, మాజీ సొసైటీ చైర్మన్ డికొండ వెంకన్న, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు, మండల అధికారులు, గ్రామ పెద్దలు చంద్రయ్య, గంజి శ్రీనివాస రెడ్డి,రాజేంద్ర రెడ్డి, గుజ్జునూరి బాబురావు, వెంకన్న, బైరి అశోక్,గ్రామ వార్డు సభ్యులు,అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) పినపాక నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక




**మణుగూరు జూన్ 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టియుడబ్ల్యూజే- ఐజేయు) పినపాక నియోజ కవర్గ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ లో గల డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు బివి రమణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జానుమాల రమేష్ ల సమక్షంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాలకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల వివరాలను జిల్లా కార్యవర్గ సభ్యులు పూజారి చందు అధికారికంగా వెల్లడించారు.పినపాక నియోజకవర్గం ప్రింట్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా పింగిగ వెంకట్ (వార్త), కార్యదర్శిగా బర్ల జోషి (ప్రజాపక్షం), ఉపాధ్యక్షులుగా మహేష్ రెడ్డి (సాక్షి), యడారి శివరామకృష్ణ (తెలంగాణ వాణి), తిప్పని శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి,) గౌరవ సలహాదారులుగా వంగూరి నాగేశ్వరరావు (ప్రజాపక్షం), కోశాధికారిగా సనప భరత్ (ఆంధ్రప్రభ),సహాయ కార్యదర్శిగా కనుకు రమేష్ (భారతశక్తి),, కమిటీ సభ్యులుగా శ్రీరామ్ బృహస్పతి (నవతెలంగాణ), కొల్లు నాగేశ్వరరావు (మెట్రో ఈవినింగ్), పి. నర్సింహారెడ్డి (మన భద్రాద్రి), అంజం యాకన్న (విశాలాంధ్ర), నక్క సురేష్ (మీడియా టుడే), వుల్లోజు బాబూరావు (దిశ), జిల్లపల్లి ఓం ప్రకాష్. అలాగే పినపాక నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా పంపన రమేష్ (10 టివి), కార్యదర్శిగా జిన్నే ఉపేందర్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా రవి కిరణ్ (ఐ న్యూస్),?సహాయ కార్యదర్శిగా మర్రి సాంబిరెడ్డి (ప్రైమ్ 9 న్యూస్), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గుర్రం రవి (హెచ్ఎమ్ టివి), దాసరి వెంకట్ (బిగ్ టివి). ఈ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు.

# ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది గత ప్రభుత్వమే

**అభివృద్ధిపై అవగాహన లేని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల:,జూన్ 26 (తెలంగాణ వాణి)**



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకినెట్టింది గత పాలకులు కేసీఆర్,టీఆర్ఎస్సే అని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కెసిఆర్ కంటే ముందు పరిపాలించిన ముఖ్యమంత్రులందరు అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి ఉత్పాదక రంగంలో పెట్టుబడి పెట్టారని, కేవలం రూ. 69 వేల కోట్లు మాత్రమే కేసీఆర్ టీఆర్ఎస్ అధికారం చేపట్టిన నాటి నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి ఎన్ని లక్షల కోట్ల రూపాయల అప్పుపాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజానీకాన్ని ప్రభుత్వానికి కట్టింది కలవకుండా కేసీఆర్ కుటుంబం వారి సొంత ఆస్తువులు పెంచుకున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవగాహనలేమితో కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని దుష్ప్రచారం చేయాలని ఉద్దేశంతో మాట్లాడుతున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రం కరెంటు లేని రాష్ట్రంగా, తాగు నీరు,సాగునీరు లేని రాష్ట్రంగా గురుకులాలు లేని తెలంగాణ మెడికల్ కాలేజీలులేని రాష్ట్రం తెలంగాణ గత పాలకులు 65 యేళ్ళు పాలించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రశీగా మార్చాలని మాట్లాడడం హాస్యాస్పదమని, అవగాహన లేని అసమర్ధ ఎమ్మెల్యే కే. సంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రామగుండంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఏడు రాష్ట్రా లకు విద్యుత్ సరఫరా చేసిన విషయం కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన ఉండదన్నారు. 2004లో తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి ఉచిత విద్యుత్ ఫైల్ పై నాటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలి సంతకం చేసిన విషయం యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్సే ప్రభుత్వమే అసలు కరెంటు లేదని రాష్ట్రంలో అని చెప్పడం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని గుర్తు చేశారు. సాగునీటి విషయాన్ని తీసుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హాయంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మించింది 1977 ప్రాంతంలో కోరుట్ల, మెట్పల్లి నియోజక వర్గానికి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఈ విషయం అజ్ఞాని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కు ఏం తెలుసన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో వ్యవసాయ భూములను కాకతీయ కెనాల్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సస్యశ్యామలంగా చేసిందని అన్నారు. దానితోపాటు తాగునీటి విషయానికొస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామానికి రక్షత మంచినీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేసి గ్రామ బ్రాహ్మణ ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికి మంచినీరు సరఫరా చేస్తుండగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయం లో డబ్బులు దండుకోవాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్మించిన మంచినీటి ట్యాంకులను మిషన్ భగీరథ పేరు చెప్పి రంగులు వేసి వేలాది కోట్ల రూపాయలు కల్వకుంట్ల కుటుంబం దండుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. గురు కులాల విషయానికోస్తే భారత ప్రభుత్వం ఇందిరా గాంధీ నాయకత్వంలో పీవీ నరసింహారావు మానవనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ప్రతిష్టాత్మకం గా రాష్ట్రంలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అదే మాదిరిగా 1983 సంవత్సరం లోనే కోరుట్ల నియోజక వర్గంలోని పెద్దాపూర్ లో బాలుర గురుకుల విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్వకుంట్ల సంజయ్ డాక్టర్ చదివింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీల ద్వారానేనని గుర్తు చేశారు. సంజయ్ కి అవగాహన లేక కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఆయనకు కనిపించదన్నారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఎప్పుడూ చేస్తూనే ఉంటాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా అభివృద్ధి సాధ్యమైంద ని కల్వకుంట్ల కుటుంబానికి రాష్ట్రాన్ని దోచుకోవడం దాచు కోవడం సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కోరుట్ల పట్టణంలో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన ఫిల్టర్ బెడ్ ను పూర్తిగా తొలగించిందన్నారు. కోరుట్ల, మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో కాంగ్రెస్ హయాంలో విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను పూర్తిగా అన్యాయం చేసిందని ఆరోపించారు.10ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ ని కూడా లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మీనారాయణ, తోట గంగాధర్, రహీం, కో అప్షన్ సభ్యులు గుండోజీ శ్రీనివాస్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎడ్ల రమేష్, నేమూరి భూమయ్య, వసిం, ఆర్. భూమయ్య, రియాజ్, ఏలిశెట్టి భూమరెడ్డి, లక్ష్మణ్, సదానంద చారి, లక్ష్మణ్, మహేష్, గంగాధర్, వాసిద్, సుమన్ మోహన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించకపోతే బహుజనులు శాశ్వత బానిసలుగా మారే ప్రమాదం

**బీఎస్పీ చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ అడ్వకేట్ నిషాని రామ చంద్రం**

**నిజామాబాద్:జూన్ 26 (తెలంగాణ వాణి)**



రానున్న ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఎన్నికలని, ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించ డంలో ప్రజలు విఫలమైతే బహుజనులు శాశ్వత బానిసత్వంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి సాహూ మహారాజ్ 152వ జయంతి సభ కి మరియు సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సాహూ మహారాజ్ చిత్రపటం తో పాటు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడుతూ, ఛత్రపతి సాహూ మహారాజ్ 1902లో కొల్హాపూర్ సంస్థానంలో బ్రాహ్మణేతరులకు విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి భారతదేశంలో సామాజిక న్యాయానికి పునాది వేసిన మహనీయుడని కొనియాడారు.స్వాతంత్ర్యానికి ముందే సాహూ మహారాజ్ రిజర్వేషన్లను అమలు చేస్తే, స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటికీ వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధ హక్కులు పూర్తిగా అందకుండా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు దశాబ్దాల పాటు నిర్లక్ష్యం చేశాయని ఆయన విమర్శించారు.

**రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర**

ఆధునిక భారత రాజ్యాంగం ను రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని అందుకు నిదర్శనం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు గతం లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు అని గుర్తు చేశారు. ఆయనే కాదు బిజెపి కేంద్ర నాయకత్వం గత పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు వందల ఎంపిలు ఇవ్వండి రాజ్యాంగం ను రద్దు చేస్తామని బహిరంగంగా బరితెగింపు మాటలు మాట్లాడితే మన సమాజం నుండి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం దేశంలో రాజ్యాంగ విలువలపై దాడి జరుగుతోందని, బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలు, జాతీయ పతాకం వంటి రాజ్యాంగబద్ధ చిహ్నాలకూ ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రతిష్ఠించాలని సంఘ్ పరివార్ భావజాలం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

దేశాన్ని కులాలు,మతాల పేరుతో విభజించే రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చిన ఆయన, భారత్ అనేది అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసి నిర్మించిన దేశమని చెప్పారు. హిందూ,ముస్లిం,సిక్కు, క్రైస్తవులు సహా అందరూ సమాన హక్కులతో జీవించే భారతదేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.

**ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై విమర్శలు**

ప్రభుత్వ రంగ సంస్థలను వరుసగా ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి అప్పగిస్తున్నారని నిషాని రామచంద్రం విమర్శించారు. విమానయాన,రైల్వే, పోర్టులు,విద్యుత్,గనులు, అడవులు తదితర వ్యూహాత్మక రంగాలను ప్రైవేటీకరణ చేయడం దేశ ఆర్థిక స్వావలంబనకు ప్రమాదకరమని పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్లకు బిజెపి కాంగ్రెస్ లు వ్యతిరేకం**

బీసీ రిజర్వేషన్లకు బిజెపి కాంగ్రెస్ లు వ్యతిరేకం అని నిషాని రామచంద్రం అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన,భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 340 ద్వారా బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలని బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరిస్తే తత్ఫలితంగా ఏర్పడ్డ మండల్ కమిషన్ సిఫార్సుల అమలు కోసం బీఎస్పీ పోరాడిందని అన్నారు.అదే సమయంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దేశంలో కాంగ్రెస్ బిజెపి కమ్యూనిస్టు పార్టీలతో సహా ఆందోళనలు చేశాయి అన్నారు.రాజ్యాంగం అమలైన 43 ఏండ్ల పాటు బిసి లకు ఏ రంగంలో కూడ రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ బిజెపి లు కుట్ర చేశాయన్నారు . ప్రజలు ఆ పార్టీ ల కుట్రలను గుర్తుంచుకోవాలని సూచించారు.

**సాహూ మహారాజ్ ఆలోచనా విధానం ఆశయాలే భారత రాజ్యాంగానికి స్ఫూర్తి**

సాహూ మహారాజ్ తన పాలనలో అమలు చేసిన సామాజిక న్యాయ విధానాలే నేటి భారత రాజ్యాంగానికి స్ఫూర్తిగా నిలిచాయని నిషాని రామచంద్రం పేర్కొన్నారు. అనగారిన కులాల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన గొప్ప బహుజన చక్రవర్తి సాహూ మహారాజ్ అని కొనియాడారు. బహుజనుల రాజకీయ సాధికారత కోసం మాన్యశ్రీ కాన్షీరామ్ బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారని, ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆయన మార్గదర్శనం లో బెహన్‌జీ మాయావతి దేశవ్యాప్తంగా మనువాద పాలకులకు వ్యతిరేకంగా మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా సామాజిక పరివర్తనోద్యమానికి నాయకత్వం వహిస్తు బెహన్ జీ కుమారి మాయావతి గారు రాజకీయ పోరాటం చేస్తున్నారని అన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించడం, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడం, బహుజన రాజ్యాధికారాన్ని సాధించడమే ఛత్రపతి సాహూ మహారాజ్‌కు అందించే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సభ , సమీక్షా లో జోన్ ఇంచార్జ్ లు కల్లెపెల్లి రాజేందర్ గైని గంగాధర్,పార్లమెంట్ ఇంచార్జ్ గండికోట రాజన్న జిల్లా అధ్యక్షులు సింగాడి పాండు జగిత్యాల జిల్లా అధ్యక్షులు బెల్లంపల్లి సంపత్ , ఏడు అసెంబ్లీ ల నాయకులు ప్రజలు పాల్గొన్నారు .

# ఉద్యాన పంటల వైపు రైతుల దృష్టిని మళ్లించాలి.. డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**వనపర్తి , జూన్ 26, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**



పెద్దమందడి మండలం మోజర్ల హార్టికల్చర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ వీణ జోషి గారు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, కళాశాల గేయంతో ప్రారంభించారు.చిన్నా రెడ్డి మాట్లాడుతూ నాగరికత అనేది నది పరిసరాల ప్రాంతాలలోనే నాగరికత ప్రారంభమైంది అని అన్నారు. నది పరిసరాల ప్రాంతాలలో సాగునీరు తీసుకొని పంటలు పండించుకొని వచ్చిన ధాన్యాన్ని వండుకొని తినడం జరిగింది అని అన్నారు.ఆదిమానవుడు మొదట దుంపలను అడవుల్లో ఉండే పండ్లను తిని బ్రతికారు కాబట్టి అగ్రికల్చర్ కన్నా మొదట ఆర్టికల్చర్ ను మానవుడు ప్రారంభించారని కాబట్టి అగ్రికల్చర్ కన్నా ఆర్టికల్చర్ మొదట అని ఆర్టికల్చర్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అగ్రికల్చర్ నుంచి ఆర్టికల్చర్ ను వేరుచేసి ఆర్టికల్చర్ ను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఆర్టికల్చర్ కళాశాలను ప్రారంభించారు అని అన్నారు.వర్షం తక్కువగా ఉన్న తెలంగాణ రాయలసీమ ప్రాంతాలలో హార్టికల్చర్ కళాశాలల ను పెట్టి తక్కువ సాగునీరుతో ఉద్యాన పంటలను రైతులు పండించాలని ఉద్దేశంతో హార్టికల్చర్ కళాశాలను తెలంగాణ ప్రాంతానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా ఉండడం వల్ల రాజశేఖర్ రెడ్డి గారిని ఒప్పించి వనపర్తి నియోజకవర్గమైన మోజర్ల గ్రామం పరిధిలో హార్టికల్చర్ కళాశాలను 2007 లో మంత్రి రఘువీరారెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్టికల్చర్ కళాశాల పేరుతో ప్రారంభించడం జరిగింది అని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లతో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో 7000 కోట్ల బడ్జెట్ తో ఒకేరోజు భీమా, కోయిల్ సాగర్ ,నెట్టెంపాడు, కల్వకుర్తి వంటి నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని అన్నారు.తెలంగాణ ప్రాంతం ఇప్పటికీ సస్యశ్యామలంగా ఉంది అంటే ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమే అని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం ప్రజావాణి ద్వారా 175 ఉద్యానవన విస్తరణ అధికారి పోస్టులను ఇప్పించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉన్నత ప్రతిభను ప్రదర్శించాలి అని అన్నారు. మోజర్ల కళాశాల విద్య ప్రమాణాలను పెంపొందించి మంచి హార్టికల్చర్ రీస్టులను తయారు చేయాలని ఉపాధ్యాయ బృందానికి సూచించారు. దేశ భవిష్యత్ విద్యార్థులదే కాబట్టి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ, అంకిత భావం తో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అగ్రికల్చర్ డీన్ చినా ,కళాశాల అసోసియేట్ డీన్ వీణ జోషి , ప్రొఫెసర్లు శాహానాజ్ , రాజశేఖర్, వెంకటస్వామి, కళాధర్ బాబు, తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మోజర్ల, మద్దిగట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ

**హుజూర్ నగర్ జూన్ 26 తెలంగాణ వాణి**

హుజూర్ నగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించారు నేటి యువత భవి ష్యత్తుకు డ్రగ్స్ అతిపెద్ద శత్రువు. “క్షణికమైన ఆనందం కోసం మొదలుపెట్టే ఈ మత్తు కుటుంబాలను చిన్నవినం చేస్తుంది ఒక్కసారి డ్రగ్స్ కు బానిసైతే .శరీరం .మనసు .చదువు .ఉద్యోగం .పరువు అన్ని నాశనం అవుతాయి డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు

1 ఆరోగ్యం . గుండె కిడ్నీ మెదడు దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం

2 చదువు. ఏకగ్రత పోయి జీవితం నాశనం అవ్వడం

3 కుటుంబం. తల్లిదండ్రుల కష్టం వృధా సంబంధాలు తెగిపోతాయి

4 సమాజం. దొంగతనాలు నేరాలు పెరిగి సమాజం అశాంతి ఫాల్ అవుతుంది

5 చట్టం. డ్రగ్స్ కొనుగోలు విక్రయం .ఎన్డిపిఎస్ .చట్ట ప్రకారం శిక్షార్హమైన నేరం అని పోలీస్ శాఖ వారు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువత పట్టణ ప్రజలు పాల్గొన్నారు



## ఎర్రగుంట చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

**రాస్తారోకో చేసిన గ్రామస్తులు**



**పాల్వంచ, జూన్ 26 (తెలంగాణ వాణి)**
పట్టణ పరిధిలోని 48వ డివిజన్ ఎర్రగుంట చెరువు ఆక్రమణకు గురవుతోందని, ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకుని చెరువును కాపాడాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎర్రగుంట గ్రామ ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్తులు పెద్దఎత్తున రోడ్డుపై బైఠాయించడంతో రెండు వైపులా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ చెరువు ఆక్రమణ సమస్యను అధికారుల దృష్టికి, పలు రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని, దీంతో తాము రాస్తారోకో చేపట్టక తప్పలేదని తెలిపారు. చెరువును వెంటనే స్వాధీనం చేసుకుని ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పౌరసత్వాన్ని నిర్ణయించేది అవే..
## అసదుద్దీన్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్

'భారత పౌరసత్వానికి పాస్‌పోర్ట్ ప్రామాణికం కాదంటే మరి బీజేపీ సభ్యత్వం ప్రామాణికమవుతుందా...? అంటూ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. పాస్ పోర్ట్ ఒక్కటే పౌరసత్వానికి ప్రామాణికం కాదన్నారు. పౌరసత్వంపై అసదుద్దీన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. బారిస్టర్ అయ్యి చట్టవిరుద్ధంగా మాట్లాడటం విచారకరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వాన్ని నిర్ణయించేది రాజ్యాంగం, చట్టమేనని స్పష్టం చేశారు. భారతీయులు కానివారికి కూడా పాస్ పోర్ట్ ఇవ్వవచ్చని చెప్పారు.
రాజ్యాంగ పదవుల్లో ఉన్నవాళ్లు బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవుపలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేముందు చట్టాలని చదవాలని అన్నారు. అయితే ఇటీవల అసదుద్దీన్ ఓవైపీ పాస్ పోర్ట్ పై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. జనన ధ్రువీకరణ, ఓటర్ ఐడీ కార్డు, ఆధార్ కార్డు కూడా ప్రామాణికం కాకపోతే ఏ పత్రం పౌరసత్వానికి ప్రామాణికం అవుతుందో చెప్పాలని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం రేపు బీజేపీ సభ్యత్వ కార్డు ఉంటేనే పౌరసత్వం ఉన్నట్టు అని ప్రకటించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరంలేదని ఎద్దేవా చేశారు.

## అయోధ్య ట్రస్ట్‌లో వందల కోట్ల అవినీతి: ఎంపీ చామల

అయోధ్య ట్రస్ట్‌లో వందల కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ చైర్మన్ చంపత్ రాయ్ నిన్నటి వరకు ఎలాంటి అవినీతి జరగలేదని బుకాయించారన్నారు. కానీ ఆయన సొంత మనుషులనే 8 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారని చెప్పారు. ప్రజల సెంటిమెంట్ అడ్డుపెట్టుకుని భారతదేశంలోని మారుమూల గ్రామాల నుండి కూడా చందాలు వసూలు చేశారని అన్నారు. అలా వసూలు చేసిన చందాలలో స్కామ్ చేయడం దారుణం అని వ్యాఖ్యానించారు. స్కామ్ బయటపడ్డాక చంపత్ రాయ్ రాజీనామా చేశారని, ఇంతటితో ముగిసిపోయిందని బీజేపీ వాళ్లు ఉంటారన్నారు. కానీ యూపీ సీఎం యోగి అధిత్యానాథ్ కూడా రాజీనామా చేయాల్సిందేనని చామల డిమాండ్ చేశారు. ఇది కేవలం ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన వ్యవహారం కాదని యావత్ భారతదేశం నుండి ప్రజల సెంటిమెంట్ వాడుకుంది డబ్బులు దోచుకునేందుకా అని ప్రశ్నించారు. 2వేల కోట్ల అక్రమాలు జరిగాయని గతంలో కూడా ఆరోపణలు వచ్చాయని చెప్పారు. వసూలు చేసిన చందాలను కూడా పాదర్శకంగా చూపించలేదని విమర్శించారు. వసూలు చేసిన డబ్బులను ఎలా ఖర్చు పెడుతున్నారో బీజేపీ చెప్పాలని అన్నారు. మమతా బెనర్జీ దగ్గర నుండి 20 మంది ఎంపీలను, శివసేన నుండి ఆరుగురు ఎంపీలను కొనుగోలు చేశారని, ఒక్కొక్కరికి 70 నుండి 80 కోట్లు ఇచ్చి కొనుగోలు చేశారని ఆరోపించారు. దోచుకున్న డబ్బుతోనే ఎంపీలను కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. రాముడి పేరుతో దోచుకున్న డబ్బును ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడానికి వాడుతున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జగన్ అన్నను ఆ విషయం అడుగుతా: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ.. స్కై డైవింగ్ చేయాలని తన విష్ లిస్టులో రాసుకున్నట్టు చెప్పారు. బంజీ జంపింగ్ కూడా చేస్తారా అని యాంకర్ ప్రశ్నించగా.. బంజీ జంపింగ్ అంటే తనకు చాలా భయం అని చెప్పారు. ఒక తాడు కట్టుకుని కిందకు దూకడం అంటే అది తెగుతుంది ఏమో అని భయం వేస్తుందని అన్నారు. కానీ ప్యారచ్యూట్ వేసుకుని స్కై డైవింగ్ చేయడం దానికంటే సులభం అని వ్యాఖ్యానించారు. జగనన్న బంజీ జంపింగ్ ఎలా చేశాడో తెలియదు కానీ ఈసారి కలిసినప్పుడు అడుగుతానని చెప్పారు. కేసీఆర్ చాలా కాలంగా మౌనంగా ఉన్నారు? ఎందుకు మాట్లాడడం లేదని యాంకర్ ప్రశ్నించగా గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని అన్నారు. అది పేలేవరకు సైలెంట్ గానే ఉంటుందని, పేలితే ఓ విస్ఫోటనం అని వ్యాఖ్యానించారు. తాము అంతా కేసీఆర్ తయారు చేసిన కార్యకర్తలమని, తాము మాట్లాడే ప్రతిమాట కేసీఆర్ మాటేనని అన్నారు. కేసీఆర్ ఇచ్చే డైరెక్షన్ ప్రకారమే మాట్లాడతామని, ఆయన డైరెక్షన్ ప్రకారమే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రతిసందర్భంలో నాయకుడు ముందు ఉండాల్సిన అవసరంలేదని, నాయకుడు అనేవాడు నడిపిస్తాడని అన్నారు. వెనుక నుండి ఆయన ఓ శక్తిలా ఆశీర్వదిస్తే చాలు అని వ్యాఖ్యానించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



కనగల్ : నల్గొండ జిల్లా పర్యటనకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్గొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరుగుతున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను, అనంతరం కనగల్ మార్కెట్ యార్డు సమీపంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న రూ.13,006 కోట్ల హ్యాం రోడ్ల ప్రాజెక్టు శంకుస్థాపన పైలాన్‌ను పరిశీలించారు. సభా వేదిక, టెంట్లు, జర్మన్ హ్యాంగర్లు, లైటింగ్, సౌండ్ సిస్టమ్, ఎల్ఈడీలు, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించి, వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జిల్లా చేరుకున్నప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, రాకపోకలు, ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం కనగల్‌లో హ్యాం రోడ్ల పైలాన్, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించి, సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని, అక్కడ కూడా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్లు, ఆర్అండ్‌బి అధికారులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఎంపీడీవో వేద రక్షిత, తహసిల్దార్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ఆదివాసీతరుల భూములపై ఐటీడీఏ పీఓ విచారణ జరపాలి
- ఆదివాసి జేఏసీ పిలుపు





**లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 (తెలంగాణ వాణి)**
ఆదివాసీల భూహక్కుల పరిరక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొమరం భీం హాల్లో శుక్రవారం నిర్వహించిన ఆదివాసి జేఏసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి ఏఈడబ్ల్యూసీఏ పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు కల్తీ నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఈడబ్ల్యూసీఏ, ఆధార్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, మెట్ల పాపయ్య మాట్లాడుతూ, 1/70 చట్ట సవరణ కోసం కొందరు గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు ఎలా స్థిరపడ్డారు, భూములను ఎలా సంపాదించారనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరుల ఆధీనంలో ఉన్న భూములపై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దర్యాప్తు చేపట్టాలని కోరారు. అవసరమైతే వేలాది మంది ఆదివాసులతో కలిసి సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రాంతాల్లో అక్రమ వలసలు, బినామీ లావాదేవీలు పెరుగుతున్నాయని, ఇసుక క్వారీలు, పెట్రోల్ బంకులు, మద్యం దుకాణాలు, ఇతర కాంట్రాక్టులు గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. 1970కు ముందు ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతమంది గిరిజనేతరులు నివసించారో, వారి వద్ద ఎంత భూమి ఉందో ప్రభుత్వం లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. అక్రమ మార్గాల్లో భూములు సంపాదిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఆదివాసుల భూహక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే "క్విట్ ఏజెన్సీ" ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఆదివాసులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కుల కోసం పోరాడాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోర్స జేజే రాంబాబు, పొడియం బాలరాజు, పొదెం కృష్ణప్రసాద్, గొప్ప వీరయ్య, పోలెబోయిన వెంకటేశ్వర్లు, వీసాల కృష్ణయ్య, వర్స లక్ష్మణ్, బుగ్గ రామనాథం, కుంజ రాంబాబు, తోలేం వెంకటేశ్వర్లు, పాయం ఆనందరావు, సోయం కన్నారావు, అరేం పాపారావు, పాయం రవివర్మ, వాసం ఆనంద్, కల్తీ సత్యనారాయణ, గొగ్గెల రామస్వామి, మడివి అజయ్, సనప కోటి, దారబోయిన రమేష్, సోయం సత్యనారాయణ, వాసం రామకృష్ణ, పాయం సత్యనారాయణ, వాసం శ్రీకాంత్, పూసం సుధీర్, అరేం ప్రశాంత్, శెట్టిపల్లి శ్రీను, కన్నీబోయిన నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులే టార్గెట్..?

- తప్పుడు సమాచారంతో విస్తృత ప్రచారం
- మిర్చీ విత్తనాలు కొనుగోలు చేసి ఆందోళన చెందుతున్న అమాయక రైతులు

**భద్రాద్రి బ్యూరో, జూన్ 26 (తెలంగాణ వాణి)**
మిర్చి సాగు అధికంగా జరిగే ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలనే కొందరు ప్రచారకర్తలు లక్ష్యంగా చేసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం, విత్తనాల నాణ్యతపై పూర్తి అవగాహన లేని రైతులను మాయమాటలతో ఆకర్షించి ఖరీదైన విత్తనాలను కొనుగోలు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**మాయమాటలతో బురిడీ**
"ఎకరానికి లక్షల ఆదాయం", "అత్యధిక కాపు", "రోగాలు రావు", "మార్కెట్‌లో మంచి డిమాండ్" వంటి ఆకర్షణీయమైన మాటలతో రైతులను నమ్మించి విత్తనాల కొనుగోలుకు ప్రోత్సహిస్తున్నారని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయనే విషయాన్ని పక్కనపెట్టి ప్రచారమే ప్రధాన ఆయుధంగా మారిందనే విమర్శలు ఉన్నాయి.

**వైరల్ వీడియోతో నష్టనివారణ యత్నాలు**
సీడ్ డిస్ట్రిబ్యూటర్, యూట్యూబర్ మధ్య జరిగిన వివాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సంబంధిత ప్రచారకర్త నష్ట నివారణ చర్యలకు దిగినట్లు రైతు వర్గాల్లో చర్చ సాగుతోంది. తమపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ వివరణలు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని అంటున్నారు.




**ప్రశాంతంగా డబ్బులు దండుకుంటున్న ప్రచారకర్తలు**
ఆరుకాలం పొలంలో కష్టపడే రైతు లాభనష్టాలతో సతమతమవుతుంటే, కేవలం కొన్ని వీడియోలు చేసి ప్రచారం చేసే వ్యక్తులు మాత్రం భారీ మొత్తాలు సంపాదిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంట బాగున్నా, నష్టపోయినా రైతే బాధ్యత వహించాల్సి వస్తుండగా, ప్రచారం చేసిన వారు మాత్రం ఎలాంటి బాధ్యత లేకుండా తప్పించుకుంటున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది.

**ప్రతి ఏడాది కొత్త కంపెనీ**
ఒకే కంపెనీని నిరంతరం ప్రచారం చేయకుండా ప్రతి ఏడాది కొత్త సీడ్ కంపెనీలను ప్రోత్సహించడం కూడా అనుమానాలకు తావిస్తోంది. గతంలో ప్రచారం చేసిన కంపెనీల ఫలితాలపై సమాధానం చెప్పకుండా కొత్త బ్రాండ్లను రైతుల ముందుకు తీసుకురావడం వెనుక వాణిజ్య ప్రయోజనాలున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లే ఆయుధం**
రంగురంగుల ప్యాకెట్లు, భారీ దిగుబడుల ఫోటోలు, ఆకట్టుకునే ప్రకటనలతో రైతులను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. ప్యాకింగ్, ప్రచారం ఆధారంగా కాకుండా క్షేత్రస్థాయి ఫలితాలు, వ్యవసాయశాఖ సూచనలను పరిగణనలోకి తీసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**మాయమాటల వలలో రైతులు**
తనకు అనుకూలమైన సీడ్‌ను ప్రమోట్ చేయడానికి కొందరు ప్రచారకర్తలు మాయమాటలు చెప్పి రైతులను వలలో వేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి వీడియోను నమ్మకుండా, ఇతర రైతుల అనుభవాలు, వ్యవసాయ నిపుణుల సలహాలు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలని రైతు సంఘాలు సూచిస్తున్నాయి. గత రెండేళ్లలో నష్టపోయిన రైతులకు అండగా నిలబడి జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసేందుకు గిరిజన నాయకులు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం...

# అక్కడ ఆయన చెప్పింది వేదం

- ఏంలకాలంగా తిష్ట వేసిన అధికారి
- డైరెక్టర్ నా మనిషి నన్ను ఇక్కడి నుంచి ఎవరూ లేపలేరు
- సెక్యూరిటీ విభాగంలో అవినీతి ఆరోపణలు
- విజిలెన్స్ విచారణకు కార్మికుల డిమాండ్

**ఇల్లందు, జూన్ 25 (తెలంగాణ వాణి)**
ఇల్లందు సెక్యూరిటీ విభాగంలో మస్టర్ల నిర్వహణలో అవకతవకలు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల వినియోగంలో అక్రమాలు జరుగుతున్నాయని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాలపై విజిలెన్స్ అధికారులు బహిరంగంగా విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు. ఆరోపణల ప్రకారం, సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న ప్రైవేట్ గార్డులను విధులకు బదులుగా ఇతర పనులకు వినియోగిస్తూ, మస్టర్లలో వేరే పోస్టుల్లో పనిచేసినట్లుగా నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. గుడి ప్రాంగణం నిర్వహణ, వెల్డింగ్ వంటి పనులను కూడా ప్రైవేట్ గార్డులతో చేయించి, మస్టర్లలో వేరే విధులు చూపుతున్నారని ఆరోపించారు. జితేందర్ రెడ్డి అనే ఉద్యోగి విధుల్లో హాజరు కాకపోయినా, అతని పేరుతో ప్రతి నెలా పూర్తి మస్టర్లు నమోదు చేస్తున్నారని, దీనిపై సంబంధిత జమేదారులను ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కార్మికులు చెబుతున్నారు. ఇల్లందు డివిజన్‌లో అతిపెద్ద విభాగమైన సెక్యూరిటీ శాఖలో మస్టర్లు, ఇంక్రిమెంట్లు, టీఏ బిల్లులు తదితర అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా సరైన క్లర్క్‌ను నియమిస్తే అవకతవకలు బయటపడతాయని వారు అభిప్రాయపడుతున్నార అలాగే స్టోర్ విభాగంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో ఒక అధికారిని బదిలీ చేసినట్లు పేర్కొంటూ, డిప్యూటేషన్‌పై ఆరు సంవత్సరాలుగా ఒకే విభాగంలో కొనసాగుతున్న అధికారుల వ్యవహారాలపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇల్లందులో "స్పెషల్ పార్టీ" పేరుతో కొందరు సిబ్బందిని వరుసగా మూడేళ్లకు పైగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని కార్మికులు కోరుతున్నారు.




# రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సు సంఘ బలోపేతానికి దోహదం

**జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ**

**కొత్తగూడెం, జూన్ 26 (తెలంగాణ వాణి):**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర సంస్థాగత అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగుల సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, పద్మశాలి ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సేవా కార్యక్రమాల విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రతినిధులతో కలిసి జిల్లా కార్యవర్గ సభ్యులు సదస్సులో పాల్గొని సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, సేవా కార్యక్రమాల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై జరిగిన చర్చల్లో తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీని జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి సదస్సులు సంఘ బలోపేతానికి, ఉద్యోగుల ఐక్యతకు దోహదపడ తాయని పేర్కొన్నారు. సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, సంస్థాగత కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్య క్షురాలు కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి వన్నాల విద్యాసాగర్, నిర్వాహక కార్యదర్శి బాతాల వెంకటేశ్వర్లు, క్రియాశీలక సభ్యురాలు కొండి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.








## బంగారం తగ్గుముఖం

**హైదరాబాద్, జూన్ 25:** బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి శుభవార్త. దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు వరుసగా రెండో రోజూ తగ్గుదల నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పడిపోవడం, అమెరికా డాలర్ బలపడటం, అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై కఠిన వైఖరి కొనసాగవచ్చనే అంచనాలు ఈ తగ్గుదలకు కారణంగా భావిస్తున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం గురువారం ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,130 గా నమోదైంది. అలాగే లిలి22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,28,450 గా ఉంది. వెండి ధర కూడా తగ్గుతూ కిలోకు లిలిరూ.2,30,000 వద్ద ట్రేడ్ అవుతోంది. తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లో కూడా ఇదే స్థాయిలో ధరలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాల్లోనూ బంగారం ధరలు సమానంగా నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా చూస్తే చెన్నైలో ధరలు కొంత ఎక్కువగా ఉండగా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు వంటి నగరాల్లో కూడా దాదాపు సమాన స్థాయిలోనే బంగారం ట్రేడ్ అవుతోంది. ఇక న్యూఢిల్లీ, జైపూర్ వంటి నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర స్వల్పంగా ఎక్కువగా ఉంది. మొత్తంగా చూస్తే అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు తాత్కాలికంగా తగ్గుముఖం పట్టాయని నిపుణులు చెబుతున్నారు. కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది అనుకూల సమయమని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఇంధన ధరల్లో స్థిరత్వం

### వాహనదారులకు ఊరట

**హైదరాబాద్, జూన్ 25 :** వాహనదారులకు కొంత ఉపశమనం లభించింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఈరోజు ఎలాంటి మార్పు లేదు. ప్రభుత్వ చమురు సంస్థలు ప్రతి రోజు ఉదయం ఇంధన ధరలను సవరిస్తూ ఉంటాయి. అంతర్జాతీయ ముడి చమురు ధరలు, డాలర్ మారకం విలువ ఆధారంగా దేశవ్యాప్తంగా రేట్లు నిర్ణయించబడతాయి. రవాణా ఖర్చులు, స్థానిక పన్నులు కూడా ప్రతి రాష్ట్రంలో ధరల తేడాలకు కారణమవుతాయి. ప్రస్తుతం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.69గా ఉండగా, డీజిల్ ధర రూ.103.82గా కొనసాగుతోంది. వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి నగరాల్లో కూడా దాదాపు ఇదే ధరలు అమల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.25గా ఉండగా, డీజిల్ ధర రూ.105.36గా ఉంది. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి నగరాల్లో కూడా దాదాపు ఇదే స్థాయి ధరలు కొనసాగుతున్నాయి. ధరల్లో స్థిరత్వం రావడంతో రవాణా రంగం, టాక్సీ, ఆటో యజమానులకు కొంత ఊరట లభించింది. అయితే అంతర్జాతీయ ముడి చమురు ధరల మార్పుల ఆధారంగా భవిష్యత్తులో రేట్లు మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

వాహనదారులు ఇంధనం నింపే ముందు తాజా ధరలను తెలుసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎస్ఎంఎస్ సేవల ద్వారా కూడా సమీప బంక్ ధరలను తెలుసుకునే సౌకర్యం ఉంది.

## నిమిషాల్లో డెలివరీ విస్తరణ..

### అమెజాన్ నౌ సేవలు 300 నగరాలకు

amazon now

**హైదరాబాద్, జూన్ 25 :** ఈ-కామర్స్ రంగంలో అమెజాన్ మరో కీలక అడుగు వేసింది. దేశవ్యాప్తంగా తన 'అమెజాన్ నౌ' నిమిషాల్లో డెలివరీ సేవలను 300 నగరాలకు విస్తరించనున్నట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రతి త్రైమాసికంలో ఆర్డర్లు రెట్టింపు అవుతున్న వేగంతో, అమెజాన్ నౌ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ విభాగంగా మారిందని సంస్థ తెలిపింది. అవసరమైన ఉత్పత్తులను కొన్ని నిమిషాల్లోనే వినియోగదారులకు చేరవేయడమే లక్ష్యంగా తమ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం అమెజాన్ కిరాణా సరుకులు, పండ్లు, కూరగాయలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఫ్యాషన్, బ్యూటీ ఐటమ్స్, గృహోపకరణాలు వంటి వేలాది ఉత్పత్తులను నిమిషాల్లో లేదా గంటల్లో డెలివరీ చేస్తున్నది. అదే రోజు, మరుసటి రోజు డెలివరీ సేవలను కూడా పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. ఈ విస్తరణలో భాగంగా సంస్థ డెలివరీ సిబ్బంది సంక్షేమం కోసం 'సమ్మాన్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యా సహాయం, బీమా కవరేజ్, రహదారి భద్రతా చర్యలు, ప్రభుత్వ ప్రయోజనాల ప్రాప్తి వంటి సౌకర్యాలు అందించనున్నట్లు అమెజాన్ తెలిపింది. అలాగే 'ఆశ్రయ్' విశ్రాంతి కేంద్రాలను 250 ప్రాంతాలకు విస్తరించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఇవి అన్ని డెలివరీ అసోసియేట్‌లకు అందుబాటులో ఉండనున్నాయి. బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, పుణె, హైదరాబాద్ సహా అనేక మెట్రో నగరాల్లో ఇప్పటికే 5 కోట్లకు పైగా వినియోగదారులకు సేవలు అందుతున్నాయని అమెజాన్ వెల్లడించింది.

# తెలుగువారి కంపెనీల్లో దివీస్ టాప్

**హైదరాబాద్, జూన్ 25 :** దేశంలోని అత్యంత విలువైన 500 ప్రైవేట్ కంపెనీల తాజా జాబితాలో తెలుగు కంపెనీలు బలమైన ప్రదర్శన కనబరిచాయి. హురున్ ఇండియా--బర్గండీ ప్రైవేట్ సంయుక్తంగా విడుదల చేసిన 2025 రిపోర్ట్‌లో మొత్తం 39 తెలుగు కంపెనీలు చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో దివీస్ లేబొరేటరీస్ రూ.1.72 లక్షల కోట్ల విలువతో మొదటి స్థానంలో నిలిచింది. డాక్టర్ రెడ్డీస్ రూ.1.10 లక్షల కోట్లతో రెండో స్థానాన్ని, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (వీజుxూ) రూ.83,800 కోట్లతో మూడో స్థానాన్ని సాధించాయి. రిపోర్ట్ ప్రకారం, గత ఐదేళ్లలో తెలుగు కంపెనీల మొత్తం విలువ రూ.12.1 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 2021తో పోలిస్తే సుమారు 75 శాతం వృద్ధి. అదే సమయంలో కంపెనీల సంఖ్య 30 నుంచి 39కి పెరిగింది. రంగాల వారీగా చూస్తే హెల్త్‌కేర్ రంగం ఆధిపత్యం కొనసాగిస్తోంది. మొత్తం 16 కంపెనీలు ఈ విభాగానికి చెందినవే. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం నుంచి 5 కంపెనీలు, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్, ఆటోమొబైల్ రంగాల నుంచి 3 చొప్పున సంస్థలు చోటు దక్కించుకున్నాయి.

ఉద్యోగాల పరంగా కూడా ఈ కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మొత్తం 3.4 లక్షల మంది వీటిలో పనిచేస్తుండగా, మహిళా ఉద్యోగుల్లో డాక్టర్ రెడ్డీస్ అగ్రస్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.




## భీమ్ పేమెంట్స్ లావాదేవీలు మూడింతలు

**హైదరాబాద్, జూన్ 25:** ప్రభుత్వ రంగ డిజిటల్ చెల్లింపుల యాప్ భీమ్ పేమెంట్స్ లావాదేవీలు గణనీయంగా పెరిగాయి. జూన్ 2025 నుంచి మే 2026 మధ్య ఈ యాప్ ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలు మూడింతలు పెరిగినట్లు ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ వెల్లడించింది. గత ఏడాది జూన్‌లో 79.64 మిలియన్ల లావాదేవీలు నమోదవగా, ఈ ఏడాది మే చివరి నాటికి అవి 244 మిలియన్లకు చేరుకున్నట్లు సంస్థ తెలిపింది. మొత్తం లావాదేవీల విలువ రూ.26,952 కోట్లుగా నమోదైనట్లు ఎన్‌బీఎస్ఎల్ ఎండీ, సీఈఓ లలితా నటరాజ్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భీమ్ యాప్ వినియోగదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని సంస్థ వెల్లడించింది. త్వరలోనే క్రెడిట్ కార్డు, డిజిటల్ రుణాలు, ఇతర ఆర్థిక సేవలను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా జరిగిన లావాదేవీలలో తెలంగాణ వాటా 23.9 శాతంగా ఉన్నట్లు సమాచారం. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్నదానికి ఇది మరో సంకేతంగా నిపుణులు భావిస్తున్నారు.




## ఎఫ్‌డీ వడ్డీ రేట్లు పెంచిన బంధన్ బ్యాంక్

**కోల్‌కతా, జూన్ 25 :** బంధన్ బ్యాంక్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లను పెంచుతూ డిపాజిట్‌దారులకు శుభవార్త అందించింది. ఎంపిక చేసిన కాలపరిమితి డిపాజిట్లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 20 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. తాజా సవరణల ప్రకారం, రెండు నుంచి మూడు సంవత్సరాల కాలపరిమితి ఉన్న డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు గరిష్టంగా 7.95 శాతం వార్షిక వడ్డీ లభించనుంది. అదే కాలపరిమితిలో ఇతర ఖాతాదారులకు 7.45 శాతం వడ్డీని బ్యాంక్ అందించనుంది. అలాగే ఐదేళ్లలోపు కాలపరిమితి ఉన్న డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం, సాధారణ ఖాతాదారులకు 7.25 శాతం వడ్డీని చెల్లించనున్నట్లు బ్యాంక్ తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా స్థిర ఆదాయం కోరుకునే పెట్టుబడిదారులకు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు మరింత ప్రయోజనం కలగనుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కేవలం 6 నిమిషాల్లోనే

### అమ్ముడైన స్కోడా కోడియాక్ ఆర్ఎస్

**ముంబై, జూన్ 25 :** భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో లగ్జరీ కార్లకు ఉన్న క్రేజ్ మరోసారి స్పష్టమైంది. ప్రముఖ చెక్ ఆటోమొబైల్ సంస్థ స్కోడా తన కొత్త ప్రీమియం 7-సీటర్ పెర్ఫార్మెన్స్ ఎస్‌యూవీ కోడియాక్ ఆర్ఎస్ కోసం విడుదల చేసిన 50 యూనిట్లు కేవలం ఆరు నిమిషాల్లోనే పూర్తిగా అమ్ముడై కొత్త రికార్డు సృష్టించాయి. ఈ కారుకు సంబంధించిన ధరను ఇంకా అధికారికంగా ప్రకటించకముందే వినియోగదారులు ముందుగా రూ.3 లక్షల టోకెన్ అమౌంట్ చెల్లించి బుకింగ్‌లు చేసుకోవడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. గతంలో స్కోడా ఆక్టేవియా ఆర్ఎస్ మోడల్‌కు వచ్చిన డిమాండ్‌ను కూడా ఈ కొత్త మోడల్ అధిగమించినట్లు తెలుస్తోంది. సాధారణంగా కుటుంబ అవసరాల కోసం ఉపయోగించే 7-సీటర్ ఎస్‌యూవీ అయినప్పటికీ, ఇందులో స్పోర్ట్స్ కార్ స్థాయి పనితీరు ఉండటమే దీనికి భారీ డిమాండ్ రావడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఈ వాహనం పూర్తిగా విదేశాల్లో తయారై భారత మార్కెట్లోకి దిగుమతి చేయబడిన ప్రీమియం మోడల్. ఈ కారులో 1,984 సీసీ టర్బోచార్జ్డ్ పెట్రోల్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 265 బీహెచ్‌పీ శక్తి, 400 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కేవలం 6.3 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవడం దీని ప్రత్యేకత. గరిష్టంగా గంటకు 231 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల సామర్థ్యం కలిగి ఉంది.మొదటి విడత స్టాక్ తక్కువ సమయంలోనే అమ్ముడవడంతో, రెండో విడత వాహనాలపై కూడా భారీ డిమాండ్ ఉండే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.




## సుప్రా పసిఫిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ భారీ విస్తరణ ప్రణాళిక

SUPRA PACIFIC | FINANCIAL SERVICES LIMITED

**ముంబై, జూన్ 25 :** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సుప్రా పసిఫిక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలను విస్తరించేందుకు భారీ ప్రణాళికలను ప్రకటించింది. రాబోయే మూడేళ్ల కాలంలో 15 రాష్ట్రాల్లో 500 కొత్త శాఖలను ఏర్పాటు చేయడంతో పాటు, రూ.2,500 కోట్ల విలువైన నిర్వహణ ఆస్తులను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ విస్తరణలో భాగంగా ముంబైలోని అంధేరిలో సంస్థ కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మన్ మహేష్ థక్కర్, కంపెనీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి మనోజ్ రవి పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ సంస్థ గుజరాత్, ఢిల్లీ, రాజస్థాన్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో సేవలు అందిస్తోంది. ఇకపై కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గోవా వంటి రాష్ట్రాల్లో కూడా తమ సేవలను వేగంగా విస్తరించనున్నట్లు సంస్థ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తులు రూ.290 కోట్ల నుంచి రూ.499 కోట్లకు పెరిగి 64.39 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంచే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో బంగారు రుణాలు, చిన్న వ్యాపార రుణాలను అందించడమే ప్రధాన లక్ష్యమని సంస్థ సీఈఓ తెలిపారు. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా రాబోయే మూడేళ్లలో ఉద్యోగుల సంఖ్యను 700 నుంచి 2,000కు పైగా పెంచనున్నట్లు కంపెనీ ప్రకటించింది. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్ల పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## సైబర్ మోసాలకు బ్రేక్

### 5 రోజుల్లో తప్పనిసరి రీఫండ్‌కి ఆర్‌బీఐ ఆదేశాలు

**ముంబై, జూన్ 25 :** డిజిటల్ చెల్లింపులు, క్రెడిట్ కార్డు వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, డిజిటల్ మోసం లేదా అనధికారిక లావాదేవీలకు గురైన ఖాతాదారులకు బ్యాంకులు గరిష్టంగా ఐదు పనిదినాల్లోపే రీఫండ్ చేయాల్సి ఉంటుంది. ఈ రీఫండ్‌ను "షాడో రివర్సల్" లేదా "తాత్కాలిక క్రెడిట్" రూపంలో బాధితుడి ఖాతా లేదా క్రెడిట్ కార్డులో వెంటనే జమ చేయాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. బ్యాంకు విచారణ పూర్తయ్యే వరకు ఖాతాదారులు తమ సొమ్ము కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఈ విధానం తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఇదే కాకుండా, ట్రాన్సాక్షన్ అలర్ట్స్ వ్యవస్థలో కూడా ఆర్‌బీఐ కీలక మార్పులు చేసింది. ఇకపై క్రెడిట్ కార్డు లేదా డిజిటల్ చెల్లింపుల ద్వారా రూ.500 లేదా అంతకంటే ఎక్కువ విలువైన ప్రతి లావాదేవీకి వెంటనే మొబైల్ ఫోన్ మరియు ఈమెయిల్‌కు అలర్ట్ మెసేజ్ రావడం తప్పనిసరి కానుంది. ఈ నూతన నిబంధనలు 2027 జనవరి 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో అనధికారిక లావాదేవీలను త్వరగా గుర్తించడం, కార్డులను వెంటనే బ్లాక్ చేయడం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంచడమే కాకుండా సైబర్ నేరగాళ్లకు గట్టి అడ్డుకట్ట వేస్తుందని భావిస్తున్నారు.






# 'ఎన్బీకే112' షురూ

**అమరావతి, జూన్ 25:** నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఎన్బీకే112' పూజా కార్యక్రమాలతో అమరావతిలో ఘనంగా ప్రారంభమైంది. నవ్యాంధ్ర రాజధానిలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరై తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేయగా, అనంతరం బాలకృష్ణ తన సినిమా డైలాగ్‌తో అభిమానులను అలరించారు. కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, నిర్మాత సురేశ్ బాబు సహా సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అమరావతి ప్రస్తుతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమను విస్తరించాలనే ఉద్దేశంతో ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని అమరావతిలో నిర్వహించినట్లు తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ పుట్టిన ఈ నేలపై సినీ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అనేక అందమైన చిత్రీకరణ ప్రదేశాలు ఉన్నాయని, అందరి సహకారంతో పరిశ్రమను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు సినిమా షూటింగ్‌లు, ప్రదర్శనలకు మాత్రమే వెళ్లానని, తొలిసారిగా ఓ సినిమా ప్రారంభోత్సవానికి హాజరై క్లాప్ కొట్టానని అన్నారు. తన ముద్దుల మామయ్య బాలకృష్ణ చిత్రానికి క్లాప్ కొట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. బాలకృష్ణ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. అమరావతి పవిత్ర భూమి అని, భవిష్యత్తులో మరిన్ని సినిమాలు ఇక్కడే ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. సమాచారం ప్రకారం ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆగస్టులో ప్రారంభం కానుండగా, 2027 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళిక రూపొందిస్తోంది. బాలకృష్ణ-కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'ఇడుపు కాయితం' ప్రారంభం




విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో, జానపద గాయని నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తున్న 'ఇడుపు కాయితం' చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ వాడుక భాషలో 'ఇడుపు కాయితం' అంటే 'విడాకుల పత్రం' అనే అర్థం. వంశీరెడ్డి దొండపాటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుకుమార్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ విడుదల చేశారు. సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ మంచి కథకు ప్రాంతీయ హద్దులు ఉండవని మరోసారి ఈ చిత్రం నిరూపిస్తుందని అన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే కథ అని, తెలుగు సినిమా అయినప్పటికీ ఇతర రాష్ట్రాల ప్రేక్షకులను సైతం మెప్పించే అంశాలు ఇందులో ఉన్నాయని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనిపించే ఓ సాధారణ సమస్యను ప్రధానాంశంగా తీసుకుని ఈ కథను రూపొందించామని బన్నీవాసు చెప్పారు. పెళ్లైన ప్రతి ఒక్కరూ ఈ చిత్రంలోని భావోద్వేగాలకు అనుసంధానం అవుతారని అన్నారు. కుటుంబ సంబంధాలు, అత్తా కోడళ్ల మధ్య బంధాలను హృద్యంగా చూపించే కథగా ఈ చిత్రం నిలుస్తుందని పేర్కొన్నారు. హీరోయిన్ పాత్ర కోసం నాగదుర్గను సంప్రదించినప్పుడు ఆమె తనకు 15 షరతులు పెట్టిందని బన్నీవాసు వెల్లడించారు. ఆ షరతులు విన్న తర్వాత ఒక తెలుగు అమ్మాయి తన కెరీర్, పాత్రల ఎంపిక విషయంలో ఎంత స్పష్టతతో ఉంటుందో అర్థమైందని చెప్పారు. ఇప్పటికే జానపద గీతాలతో మంచి గుర్తింపు సంపాదించుకున్న నాగదుర్గ ఈ చిత్రంతో వెండితెరకు పరిచయం కానుంది. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ నుంచి వచ్చిన చిత్రాలు ప్రత్యేక గుర్తింపు పొందాయని, 'ఇడుపు కాయితం' కూడా అదే స్థాయిలో ప్రేక్షకుల ఆదరణ పొందే చిత్రంగా నిలుస్తుందని నిర్మాత తబిత సుకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబ బంధాలు, భావోద్వేగాలతో కూడిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం తెలిపింది.

# వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్




అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీల పాత్రల్లో ఎంట్రీ ఇస్తు మరింత ఆసక్తి పెంచుతున్నారు. రెండ నిమిషాల కంటే ఎక్కు నిడివి ఉన్న ఈ టీజర్ పా జ్ఞాపకాలను గుర్తు చేస్తూ మరింత భారీ యాక్ష మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గ్ర కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోంద టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండ ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

# లోకేష్ సినిమాలో కొత్త లుక్‌లో బన్నీ




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వెలువడినప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ సినీ వర్గాలు, అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికర వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీతో కలిసి 'రాకా' చిత్రంలో నటిస్తున్నాడు. భారీ వ్యయంతో, అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. అయితే ఆ చిత్రంలో కనిపించే లుక్‌కు పూర్తిగా భిన్నంగా లోకేష్ కనగరాజ్ సినిమాలో కనిపించేందుకు అల్లు అర్జున్ సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. లోకేష్ కనగరాజ్ తన చిత్రాల్లో హీరోలను కొత్త కోణంలో చూపించడంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌ను కూడా ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని విధంగా తెరపై ఆవిష్కరించేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

### 'రాకా' తర్వాత పూర్తి దృష్టి

'రాకా' చిత్రం పనులు పూర్తైన వెంటనే లోకేష్ కనగరాజ్ సినిమా కోసం అల్లు అర్జున్ తన రూపురేఖల్లో మార్పులు చేసుకోనున్నట్లు సమాచారం పాత్రకు అనుగుణంగా ప్రత్యేక మేకోవర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడ వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. అల్లు అర్జున్-లోకే కనగరాజ్ కలయికలో సినిమా వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యాక్షన్, భావోద్వేగాలు లోకేష్ ప్రత్యేక శైలితో రూపొందనున్న ఈ చిత్రం భవిష్యత్తులో అత్యం ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి



# అందాల నిధిని వరించని అదృష్టం

అందాల భామ నిధి అగర్వాల్ చివరి చిత్రం రాజాసాబ్. ఈ సినిమా వచ్చి దాదాపు ఆరు నెలలు గడిచినా ఇప్పటి దాకా మరో కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించలేదు. హరిహర వీరమల్లు, రాజా సాబ్ తర్వాత పెద్ద పెద్ద ఆఫర్లు వస్తాయని ఆశించిన నిధికి అదృష్టం కలిసి రావడం లేదు. ఆ రెండు చిత్రాలు డిజాస్టర్ కావడంతో అవకాశాలు ఏమో కానీ అమెను పలకరించిన దర్శకనిర్మాతలే లేరు. ఇక లాభం లేదనుకున్న నిధి ప్రస్తుతంబ్రాండ్ ఎండార్స్‌మెంట్స్, కమర్షియల్ ప్రదర్శనలపై దృష్టి పెట్టారు. ఇవే ఆమెకు స్థిరమైన ఆదాయ వనరుగా ఉన్నాయని సమాచారం. నెలకు రూ 5 లక్షలు ఖర్చు నటి జీవితంలో నెలకు వచ్చే ఖర్చుల గురించి ఒక ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ వివరించారు. కనీసం నెలకు రూ 5 లక్షలు ఖర్చవుతాయని తెలిపారు. ఈ ఖర్చులో ప్రయాణం, వసతి, ఫిట్‌నెస్, ఆహారం, మొత్తం జీవనశైలిని నిర్వహించడానికి అయ్యే వ్యయాలు ఉంటాయని చెప్పారు. ఇవి కాకుండా, వ్యక్తిగత సిబ్బందిపై అయ్యే ఖర్చులు అదనంగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ఒక సెలబ్రిటీగా కనిపించడానికి అవసరమైన ప్రతిదానిపై నిరంతరం ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. బయటకు కనిపించే గ్లామర్ వెనుక ఉన్న వాస్తవాలు ఇవేనని ఆమె అభిప్రాయాన్ని వెల్లడించారు. ఖర్చులు మాత్రం సమానంగా సినీ రంగంలో హీరోలకు ఎక్కువ పారితోషికం లభిస్తుందని, కానీ హీరోయిన్లకు తక్కువే వస్తుందని కూడా ఆమె వెల్లడించారు. అయినప్పటికీ, ఖర్చులు మాత్రం సమానంగానే ఉంటాయని ఆమె పేర్కొన్నారు. నటీమణులు తమ రూపం, ఫిట్‌నెస్, ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి నిరంతరం పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని చెప్పారు. మొత్తంగా, నిధి అగర్వాల్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ రంగంలో నటీమణులు ఎదుర్కొనే ఆర్థిక ఒత్తిడిని ప్రతిబింబిస్తున్నాయి. స్థిరమైన ఆదాయం లేకపోయినా, ఖర్చులు మాత్రం నిరంతరం ఉండటం ఒక పెద్ద సవాల్‌గా మారుతుందని ఆమె మాటలు సూచిస్తున్నాయి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com